AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

Circular No.12 / SP-TS dt: 15- 04 - 2020

ఆత్మీయులైన జిల్లా అధ్యక్షులకు, కార్య నిర్వాహక అధ్యక్షులకు, జోన్ ఇంచార్జిలకు మరియు స్టేట్ కోఆర్డినేటర్లకు

హృదయపూర్వక సాయిరాం.

మన హృదయ నివాసి, ప్రియాతి ప్రియమైన స్వామి వారు తమ దివ్య అవతార ఉద్యమంలో "విశ్వ మానవాళిని సంస్కరించి దివ్యత్వం వైపుకు నడిపించడం" అను మహోత్కృష్ట కార్యక్రమాన్ని ఆచరణ పూర్వకంగా ఆవిష్కరించిన వైనం "న భూతో న భవిష్యతి" అని చెప్పవచ్చు.

అట్టి సాయి పరమాత్ముని దివ్య ఆరాధన దినోత్సవం సందర్భంగా స్వామి వారి దివ్య వైభవాన్ని స్మరించుకుంటూ, నిరంతర నామస్మరణతో గడపడం మన కర్తవ్యం.

నిరాకార నిర్గుణ పరబ్రహ్మ అయిన మన స్వామి మన కోసం సగుణ సాకార రూపం దాల్చి, మనకు దర్శన , స్పర్శన, సంభాషణా భాగ్యములను ఇవ్వటమే కాకుండా , శ్రీ సత్యసాయి సేవా సంస్థల లో నిస్వార్థ మైన సేవలను భగవన్నామము స్మరిస్తూ చేసుకొనే మహద్భాగ్యం అనుగ్రహించారు.

ఈ ఏప్రిల్ 24 స్వామి వారి ఆరాధనా దినోత్సవం నాడు ప్రకృతిలోని అణువణువు లో విశ్వ వ్యాప్తమై అనంత కోటి తేజోరాశిగా సమస్తము తానై ప్రకాశిస్తూ ఉన్న శ్రీ సత్యసాయి పరమాత్ముని కృతజ్ఞతా పూర్వకంగా తప్పకుండా ఆరాధించి తరించ వలసిన సమయం.

అయితే, ఈ సారి నెలకొన్న పరిస్థితులదృష్ట్యా అందరం ఇంటి వద్దనే ఉండి కుటుంబ సభ్యులతో చేయ దగిన కార్యక్రమము దీనితో జత పరుస్తు న్నానుఅందరం అత్యంత శ్రద్ధా భక్తులతో కుటుంబ సభ్యులతో అన్ని కార్యక్రమాలలో తప్పక పాల్గొ నిజన్మ సార్థకం చేసుకుందాం.

సదా సాయి సేవలో ,

P. Venkat Rao

(పి. వెంకట్రావు)

ఓం శ్రీ సాయిరాం

# భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సంస్థలు,

**తెలంగాణ.**

24-04-2020

## శ్రీ సత్యసాయి ఆరాధన దినోత్సవం - కార్యక్రమ వివరములు

**1) ఉదయం 5 గంటలకు :** 21 సార్లు ఓంకారం, సుప్రభాతం, వ్యక్తి గత ప్రార్థనలు, ధ్యానం

( మొత్తం సుమారు 30 నుండి 45 నిమిషము లు)

**2) ఉదయం 8 గంటలకు:** కుటుంబ సభ్యులకు తో కలిసి అర గంట భజన,

తదనంతరం ఆ రోజు పఠించ వలసిన భాగవత వాహిని స్వాధ్యాయమ

**3) ఉ. 10 గంటల నుండి మ. 12 గంటల వరకు:** బియ్యము తో శ్రీ సత్యసాయి సహస్ర నామార్చన

( ఉపయోగించిన బియ్యము తో పారిశుధ్య కార్మికునికి లేదా విధి నిర్వహణలో ఉన్న పోలీస్ కు లేదా ఇతర సేవలు అందించే వారికి నారాయణ సేవ) సేవ చేయునపుడు అన్ని జాగ్రత్తలు విధిగా తీసుకొనుట

**4) సాయంకాలం గం 6:30 ని.లకు:** కుటుంబ సభ్యులతో అరగంట భజన

**5) రాత్రి 9 గంటల నుండి 15 నిమిషములు** సాయి గాయత్రి మంత్ర పఠనం

తదనంతరం మానవాకారంలో అవతరించి మార్గ నిర్దేశం చేసిన భగవాన్ బాబా వారికి కృతజ్ఞతా పూర్వకంగా శతకోటి నమస్కారములు మనసులో సమర్పించుకొనుట, లాక్ డౌన్ కాలములో ఏ విధంగా అతి తక్కువ ఖర్చుతో, అతి తక్కువ అవసరములతో కాలాన్ని గడిపినామో, మిగిలిన రోజులలో కూడా అలానే అతి తక్కువ అవసరాలతో గడుపుటకు దీక్ష , అటువంటి "కోరికల పై అదుపు" పాటిస్తూ స్వామి మెచ్చే విధంగా జీవనం గడిపేలా అనుగ్రహించమని స్వామిని ప్రార్థించుట. తల్లి దండ్రులకు , స్వామికి నమస్కరించి నిద్రకు ఉపక్రమించుట.

**సాయిరాం.**